నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 358 | పేజీలు: 4 | వెల: 4/-

శనివారం ● 13, జులై 2024

ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

ఎమర్జెన్సీపై కేంద్రం కీలక నిర్ణయం

జూన్ 25ను రాజ్యాంగ హత్యా దివస్‌గా ప్రకటన

ఎక్స్ వేదికగా హోమంత్రి అమిత్ షా ప్రకటన



న్యూఢిల్లీ,జూలై12 (నమస్తే ఉదయం): కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. మీడియా గళాన్ని అణగదొక్కారు. మిగతా.. 2లో

సీఎం రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కొడిగంటి చంద్రారెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తోపాటు సీఎంను కలిసిన చంద్ర రెడ్డి

శంషాబాద్. జూలై 12(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తోపాటు శంషాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్ర రెడ్డి. మున్సిపల్ చైర్పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాస గృహంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా. మునిసిపల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ . జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నీరటి తన్వి రాజు ముదిరాజ్. మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు నీలం మోహన్ నాయక్. పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటు పార్టీలో చేరిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అన్నదాతల అభిప్రాయాల మేరకే
రైతు భరోసాపై తుది నిర్ణయం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూలై 12(నమస్తే ఉదయం): అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శుక్రవారం క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లతో హాజరయ్యారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుంది అనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయం స్వీకరించి, శాసన సభలో నివేదించి అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వనరులు, సంపదను ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి మిగతా.. 2లో

16న కలెక్టర్లు, ఎస్పీలతో
సీఎం భేటీ

- ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యం... ధరణిపైనా చర్చ
- లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్
- విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం
- వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఖరారయ్యింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండింగ్, అమలు ప్రస్తుత పరిస్తితిపై చర్చించనున్నారు. దీంతో పాటు ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వస్తున్న అభ్యంతరాలు.. వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎపిడమిక్ సెల్ ల పనితీరు... సర్కారు దవాఖానాల్లో వైద్య సేవల తీరు.. మందుల అందుబాటు తదితర అంశాలపై సీఎం చర్చిస్తారని తెలుస్తోంది.

వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కారు ఆరోగ్య శ్రీ పథకం కింద గత ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 5లక్షల సాయాన్ని 10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. ఆరోగ్య శ్రీ సేవలపైనా సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పై ఎస్పీలతో సీఎం చర్చించనున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీయనున్నారు. మిగతా.. 2లో

తవ్వకాలకుల
సహకరిస్తాం...

- ఒడిషా నైనీలో సింగరేణి తవ్వకాలు
- తవ్వకాలకు సహకరించాలని భట్టి వినతి
- సిఎం మోహన్ చరణ్ మాంజీతో భట్టి చర్చలు
- పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చిన సిఎం

భువనేశ్వర్,జూలై12(నమస్తే ఉదయం): ఒడిశాలోని నైనీ వద్ద సింగరేణి సంస్థ చేపట్టిన బొగ్గు గని ప్రాజెక్టులో తవ్వకాలు చేపట్టేందుకు సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీని కోరారు. దీనిపై స్పందించిన ఒడిశా సీఎం నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాని భరోసా ఇవ్వడంతో పాటు, తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మిగతా.. 2లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో
ఎందుకీ తాత్సారం..

- కెసిఆర్‌ను అరెస్ట్ చేయడంలో మీనమేషాలు
- కొత్త రేషన్ కార్డుల హామీ ఏమయ్యింది
- రాజీనామా చేస్తేనే ఎమ్మెల్యేలను చేర్చుకుంటాం
- నిరుద్యోగులపై మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ
- మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ విమర్శలు

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను అరెస్ట్ చేయటానికి రేవంత్ సర్కార్ ఎందుకు భయపడుతోందని మెదక్ ఎంపీ రఘునందన రావు ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన సంబంధిత మంత్రులను అరెస్ట్ చేయటానికి మీనమేషాలు లెక్కిస్తోందనివిమర్శలు చేశారు. ఏడు నెలల్లో.. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్, యూ ట్యాక్స్ రాజ్యమేలుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల హామీ మేరకు వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై మెదక్ ఎంపీ రఘునందనరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏడు నెలల్లో గులాబీ రంగు మూడు వర్ణాలు అయింది తప్ప.. మిగతా.. 2లో

బలమైన వ్యవస్థగా
హైడ్రా రూపకల్పన

- నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో మిగతా.. 2లో

ఫిరాయింపుల గురించి
మీరా మాట్లాడేది?

- మాకై మేము ఎవరినీ ఆహ్వానించలేదు
- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని.. పార్టీలోకి చేరుతాం అంటే ఎవరైనా వద్దంటారా? అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కారు పార్టీలో మిగిలే ఆ నలుగురు ఎమ్మెల్యేలు ఎవరో ఆ పార్టీ మిగతా.. 2లో

జాతీయ రహదారి అడ్డుకట్టలను
తొలగించండి

- హరియాణా ప్రభుత్వానికి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,జూలై12(నమస్తే ఉదయం): హరియాణాలోని అంబాలా సమీపంలో శంభూ సరిహద్దు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన అడ్డుకట్టల్ని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఒక హైవేను అడ్డుకునేందుకు రాష్ట్రానికి ఏ అధికారం ఉంది అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఉజ్జల్ మిగతా.. 2లో

- తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర సమస్యలపై బీజేపీ రాజకీయ తీర్మాణాలు
- తెలంగాణ బీజేపీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రత్యేకమైన చర్చా
- గాంధీభవన్-తెలంగాణ భవన్ దొందుదొందే: కిషన్ రెడ్డి
- ఆర్ఆర్ లాంటి టాక్సులతో రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపుతున్నారు.
- రాష్ట్రంలో ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది.
- ఆర్ఆర్ లాంటి టాక్సులతో రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపుతున్నారు
- రాష్ట్రంలో ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది.
- గ్యారంటీలను గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది
- పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలన్న సీఎం రేవంత్ రెడ్డిని ఏమనాలి
- తెలంగాణ అధికారమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతుంది.

పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్‌లు
పోటీ పడుతున్నాయి

శంషాబాద్,జూలై12(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు పోటీపడుతున్నాయని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌ల్లో భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా...కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, ఎంపీలు కే.లక్ష్మణ్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, డీకే.అరుణ, రఘునందన్ రావ్, బోడం నగేష్‌లు బీజేఎల్పీ నాయకులు మహేశ్వర్ రెడ్డి,ఎమ్మేల్యేలు రాజాసింగ్, వెంకట రమణారెడ్డి,ఇతర ఎమ్మేల్యేలు రాష్ట్ర పార్టీ పదాదికారులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రంలో 8ఎంపీలు,8ఎమ్మేల్యేలు 119 నియోజకవర్గాలో 46 స్థానాల్లో ఆధిక్యాన్ని ప్రదర్శించినందుకు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు సెల్యూట్ తెలంగాణ నిర్వహించారు.రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తులో బీజేపీ చేయబోయే కార్యచరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చ నిర్వహించారు. మిగతా.. 2లో

పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్‌లు

పోటీ పడుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ క్షేత్రసాయి బలోపేతానికి సభ్యత్వ నమోదు లోక్సభ ఎన్నికల బీజేపీ క్షేత్రస్థాయి బలోపేతానికి సభ్యత్వ నమోదు,లోక్సభ ఎన్నికల ఫలితాలపై,ప్రత్యేక చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు కిషన్ రెడ్డి

మాట్లాడుతు...తెలంగాణ తెలంగాణల్లో గాంధీ భవన్ , తెలంగాణ భవన్ లకు తేడాలేకుండ పోయింది దొందూదొందే పార్టీ ఫిరాయింలో రెండు పార్టీలు పోటీపడుతున్నాయన్నారు.గతంలో కేసీఆర్ అక్రమంగా వసూలు చేసిన డబ్బులు దేశంలో బీజేపీ పార్టీకి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలకు పంఫిణి చేశారన్నారు.నేడు రేవంత్ రెడ్డి ప్రభూత్వం ఆర్ఆర్ టాక్స్ లాంటి టాక్స్ ద్వార డిల్లీ పెద్దలకు పంచిపేడుతున్నారన్నారు.తెలంగాణలో కాంగ్రేస్ఎ ప్రభూత్వం ఆరు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు.ఆరు గ్యారంటీలు,420 హామీలు ఏమయ్యాయని ఏమయ్యాయని ఆయన దుయ్యబట్టారు.కనీసం రైతులకు రైతుబంధు రైతు బీమా ఇవ్వడం చేతగాని ముఖ్యమంత్రి పదవిలో ఉంటే ఏంది ఊడితే ఏంది అని ఆయన దుయ్యబట్టారు. డీఎస్సీ విద్యార్థులు రోడ్డుపై ధర్నాలు చేస్తున్న పట్టించుకోని ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను పార్టీలో కలుపుకోవడానికి తహతరాడడం ఈ ప్రభుత్వానికి ఎంత ఉందో చిత్తశుద్ధి అని ఆయన ఆరోపించారు.రాబోవు రోజులలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తవ్వకాలకుల సహకరిస్తాం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరెందుకు శుక్రవారం భట్టి విక్రమార్క..అధికారుల బృందంతో కలిసి ఒడిశా సీఎంను శుక్రవారం ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు. ఒడిశా ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి.. సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని తెలిపారు. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని తెలిపారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని చెప్పారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకు ఒడిశా సర్కార్‌కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దీంతో భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు. అంగుల్ జిల్లాలోని సింగరేణికి కేటాయించిన నైనీ కోల్ బ్లాక్‌లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని భట్టి విక్రమార్క.. రాష్ట్ర అధికారుల బృందంతో ఒడిశా సీఎంతో ఆ రాష్ట్ర సచివాలయంలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ బలరాం నాయక్, ఇంధన శాఖ ఓఎస్డీ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.సింగరేణికి నైనీ బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాంజీకి వివరించారు. 2017లోనే సింగరేణికి నైనీ గనులను కేటాయించారని.. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. అప్పుడు అందజేసిన వినతిపత్రాలను అందజేశారు. తాడిచర్ల బ్లాక్, నైనీ బ్లాక్‌లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా విజ్ఞప్తి చేశామన్నారు. నైనీ బ్లాక్‌లో తవ్వకాలు చేపట్టడం వల్ల ఒడిశా యువతకు అధిక సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో రూ.600 కోట్ల వరకూ ఒడిశా సర్కారుకు ఆదాయం సమకూరుతుందని భట్టి.. ఒడిశా సీఎంకు వివరించారు. నైనీ బ్లాకులో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయని చెప్పారు. అటవీ, ప్రైవేట్ భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్‌లో ఉందని.. అది పరిష్కారమైతే సింగరేణి సంస్థ తవ్వకాలు ప్రారంభిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో భూముల బదలాయింపు, విద్యుత్, రహదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడి ఉన్నతాధికారులకు ఒడిశా సీఎం ఆదేశాలు జారీ చేశారు.

ఫిరాయింపుల గురించి మీరా మాట్లాడేది?

(మొదటి పేజీ తరువాయి)

నేతలే చెప్పాలని సెటైర్ వేశారు. తెలంగాణ సంగీత నాట్య అకా డమీ అధ్యక్షురాలిగా కేంద్ర నాటక అకాడమీ పురస్కార గ్రహీత , కూచిపూడి నృత్య గురువు ఆలేఖ్య పుంజాల రవీంద్రభారతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరయ్యారు. ఈసందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఫిరాయింపులను ప్రోత్సహించాలని మేం ఒక్క అడుగు కూడా ముందుకు వేయడం లేదన్నారు. మేమెవరినీ పార్టీలోకి రావాలని కోరలేదన్నారు. అయితే కొందరు తమ ప్రాంత అభివృద్ధి కోసం వస్తామంటే ఎలా వద్దంటామని అన్నారు. గతంలో బీఆర్ఎస్ వేరే రకంగా చేరికలు చేసుకుంది. భయపెట్టి మా పార్టీ ఎమ్మెల్యేలను అప్పుడు బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. కానీ, మేం అలాకాదు. ఇప్పుడు మేం ఎవరిని బెదిరించడం లేదు. వారంతట వారే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రజలకు సేవ చేస్తున్న కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేసేందుకు వస్తున్నారు. నైతికంగా బీఆర్ఎస్‌కు ఇప్పుడు మమ్మల్ని అడిగే, మాట్లాడే హక్కు లేదు. సంక్షేమం, అభివృద్ధిలో చెప్పిన పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పాత్రదారులుగా ఉండేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుకు వస్తున్నారు' అని అన్నారు.

16న కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా డ్రగ్స్ కంట్రోల్‌పై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే.. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రం నుంచి డ్రగ్స్ మహమ్మారిని తరిమేందుకు ఏం చేయాలనే అంశాన్ని ఎస్పీలతో చర్చించే అవకాశం ఉంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ స్టైల్ ను మార్చి లూఠీ చేస్తున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం ఉంది. ఏది ఏమైనా బదిలీలు, పదోన్నతుల తర్వాత.. బడ్జెట్ సమావేశాలకు ముందస్తుగా జరుగుతున్న ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

ప్రజావైద్యాన్ని పటిష్టం చేసిన ఘనత కెసిఆర్‌ది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల పాలనలో సర్కార్ వైద్యానికి జవసత్వాలు ఇచ్చింది కేసీఆర్ సర్కార్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు అనే దశాబ్దాల దుస్థితి నుంచి చలో పోదాం పదరో సర్కార్ దవాఖానకు అనే ధీమాను తీసుకొచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమే ఆయన స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన ఆరు నెలల్లోనే సర్కార్ దవాఖానాల్లో కనీసం మందు గోళీలు దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇంత దారుణమైన దుస్థితికి దిగజార్చింది రేవంత్ సర్కార్ అని మండిపడ్డారు. పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో.. ప్రజల ప్రాణాలు గాలిలో దీపాలయినయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసాపై తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు.

రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల వారి అందరి అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధి తో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు.

రైతు భరోసాను ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందో రైతులనే అడిగి తెలుసుకునేందుకు, రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసా పై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల వద్ద అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు.

రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ...ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతంకు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు.

అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు.

ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి 10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు.

కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు

అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు.

సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు ఎరువులు యంత్రాలు ఇవ్వాలని అదేవిధంగా రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు.

మరికొంత మంది రైతులు మాట్లాడుతూ... రైతు భరోసా కు బదులుగా పంట గిట్టుబాటు ధరకు అదనంగా బోనస్ చెల్లిస్తే రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెడతారని సూచించారు.

కమిటీలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు శాసన సభలో పెట్టి చర్చించి, చట్ట సభ ద్వారా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ కమిటీ సభ్యులు అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ... రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. ఒక కుటుంబంలో 10 ఎకరాల భూమి ఉన్న రైతుల వరకు రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయాన్ని తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ,నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘు నందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్లు విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో

ఎందుకీ తాత్సారం..

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో మార్పు కనిపించంలేదని విమర్శించారు. రాజకీయ వ్యభిచారానికి పాల్పడుతోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పదవికి రాజీనామా చేస్తేనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ను బీజేపీలో చేర్చుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీలో చేరటానికి చాలా మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో మీడియాతో రఘునందన్ మాట్లాడుతూ... ఉప ఎన్నికకు సిద్ధంగా ఉంటేనే చేర్చుకుంటామని టచ్‌లో ఉన్న ఎమ్మెల్యేలకు చెప్పామని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా కోసం పోరాటం చేయాలని కార్యవర్గ సమావేశాల్లో తీర్మానించామని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండాలని నిర్ణయించామని చెప్పారు. నిరుద్యోగులపై ప్రతిపక్షంలో ఒకమాట.. అధికారంలో వచ్చాక మరోమాట కాంగ్రెస్ మాట్లాడుతోందని చెప్పుకొచ్చారు. ఓటమి భయంతోనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తోందని చెప్పారు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ భృతికి రూ.4,116 లేవు కానీ.. సీఎం రేవంత్ రూ. 4 లక్షలు నెల జీతం తీసుకుంటున్నాడని చెప్పారు. దేశంలో ఎక్కువ నెల జీతం రేవంత్ తీసుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని ఎంపీ రఘునందనరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడుతోందని భాజపా ఎంపీ విమర్శించారు. గ్రూప్1 పోస్టులు తక్కువ ఇచ్చారని గతంలో కాంగ్రెస్ చెప్పిందని.. అధికారంలోకి వచ్చాక కేవలం 60 పోస్టులు మాత్రమే పెంచిందని అన్నారు. చదువుకున్న వారికే పోటీ పరీక్షల విలువ తెలుస్తుందని, ఒక పరీక్షకు మరో పరీక్షకు మధ్య 30 రోజుల కాల వ్యవధి ఉండాలని డిమాండ్ చేశారు. రూ.లక్షల జీతం తీసుకునే రేవంత్‌రెడ్డి వద్ద నిరుద్యోగ భృతి ఇవ్వడానికి డబ్బులు లేవని ఎద్దేవా చేశారు. కుల, జన గణన ఏమైందని రఘునందన్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వే బయటకు తీస్తే 24 గంటల్లో సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. పంచాయతీ, ఎంపీటీసీ పదవీకాలం ముగిసి నెలలు గడుస్తున్నా.. స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచించట్లేదని మండిపడ్డారు. నెల రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

జాతీయ రహదారి అడ్డుకట్టలను తొలగించండి

(మొదటి పేజీ తరువాయి)

భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో రైతు ఉద్యమం సందర్భంగా 'చలో దిల్లీ'ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం బారికేడ్లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వాటిని వారంలోగా తొలగించాలని పంజాబ్-హరియాణా హైకోర్టు కూడా బుధవారం ఆదేశించింది. ఫిబ్రవరిలో ఖనౌరీ సరిహద్దు వద్ద హరియాణా పోలీసులు, రైతుల మధ్య జరిగిన ఘర్షణల్లో యువ రైతు శుభ్‌కరణ్ సింగ్ మృతి చెందారు. ఆయన మృతిపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని మార్చి 7న హైకోర్టు నిర్ణయించింది. దీన్ని సవాలు చేస్తూ హరియాణా దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. హైకోర్టు జారీ చేసిన బారికేడ్ల తొలగింపు ఆదేశాలనూ సవాల్ చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండని జస్టిస్ భూయాన్ ఆదేశించారు. మీరు హైకోర్టు ఆదేశాలను ఎందుకు సవాల్ చేయాలనుకుంటున్నారు? రైతులూ ఈ దేశ పౌరులే. వారికి ఆహారం, మంచి వైద్యం అందించండి. వారు వచ్చి నినాదాలు చేసి, తిరిగి వెళ్లిపోతారు' అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. బహుశా మీరు రోడ్డు మార్గంలో ప్రయాణించరేమో! అని ప్రభుత్వ న్యాయవాదిని ఉద్దేశించి వ్యాఖ్యానించగా.. తాను అదే దారిలో రాకపోకలు సాగిస్తానని బదులిచ్చారు. అయితే.. మీకూ ఈ ఇబ్బందుల గురించి తెలిసే ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. తదుపరి చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలని హరియాణా ప్రభుత్వాన్ని ఆదేశించింది.

బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... హోర్డింగ్స్, ప్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ప్లెక్సీలు తొలగించాలి. అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు. నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

ఇక కెసిఆర్‌ను జైలుకు పంపడమే మిగిలింది

ఎమ్మెల్యే రాజగోపాల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం): తన ఏకైక లక్ష్యం నెరవేరిందని.. ఇంకో లక్ష్యం మాజీ సీఎం కేసీఆర్‌ని జైలు పంపడమేనని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ సమాధి అయ్యిందని విమర్శించారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ - బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో అందరికీ స్వేచ్ఛ ఉంటుందని.. బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు బీజేపీలోకి పోతారని విమర్శించారు. జగదీశ్ రెడ్డిని తాము చేర్చుకోమని ఆయన జైలుకు పోయే వ్యక్తి అన్నారు. జైల్‌కి పోయే వ్యక్తులను తాము పార్టీలో చేర్చుకోమని తేల్చిచెప్పారు. కురియన్ కమిటీని కలిశానని పార్లమెంట్ ఎన్నికలు ఏవిధంగా జరిగాయని తనను కమిటీ అడిగిందని చెప్పారు. భువనగిరి ఇన్‌చార్జిగా మెజార్టీతో గెలిపించానని కమిటీకి చెప్పానని అన్నారు. భువనగిరిలో బీజేపీ గెలుస్తుందని టాక్ ఉంది కానీ తాను ఇన్‌చార్జ్ గా వెళ్లాక పరిస్థితులు మారి కాంగ్రెస్ అభ్యర్థి గెలిచారని గుర్తుచేశారు.ఆరుగురు ఎమ్మెల్యేలు, ఒక అభ్యర్థి కలిసి కట్టుగా పని చేశామన్నారు. రెండు లక్షల మెజార్టీ వచ్చిందని కమిటీకి చెప్పానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

ఎమర్జెన్సీపై కేంద్రం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు. ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీ ని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతలైన జేపీ, అడ్వాణీ, వాజ్‌పేయీ, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికాస్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ.. ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికల

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సురేష్

ఏబీవీపీ గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో గద్వాల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 12(నమస్తే ఉదయం): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గద్వాల్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గద్వాల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి ఎప్పటిది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏబీవీపీ గద్వాల్ జిల్లా కన్వీనర్ సురేష్ మాట్లాడుతు.. ఎన్నికల ముందు విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి పేద విద్యార్థుల ఓట్లు దన్నుకొని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెఆడ్డి గద్దెనెక్కి అదికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు విద్యార్థులకు ఎటువంటి న్యాయం చేయలేదనీ మండి పడ్డారు, ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లడం జరిగింది.ఇప్పటికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న 7800 కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలు

ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, గణేష్,ఎస్ ఎఫ్ డి జిల్లా కన్వీనర్ నరేష్ , మురళి,నరేష్, వీరశేఖర్, అనిల్, పవన్, చందు, లోకేష్, శాంతిరాజ్, శ్రీధర్,నవీన్, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత ఆవిష్కరణలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

- ఎంపీడీవో చెన్నయ్య

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై12(ప్రభాత ఉదయం): గ్రామీణ ప్రాంత ఆవిష్కరణలకు సాధికారిత కల్పిచడమే లక్ష్యంగా పనిచేస్తూ ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములను కావాలని ఎంపీడిఓ చెన్నయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంపీడిఓ గద్వాల కార్యాలయం సమావేశం హాల్లో 'ఇంటింటా ఇన్నోవేటర్ 2024' అవగాహన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారు

వారిలోని అద్భుతమైన ఆలోచనలు, ప్రాజెక్టులను సమర్పించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని చూచించారు. ఈ అవకాశాన్ని అర్హత ఉన్న ఆవిష్కర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ చెన్నయ్య, టీఎస్ ఐ సి డిస్ట్రిక్ట్ ఇన్నోవేషన్ కోఆర్డినేటర్ జగదీష్, గద్వాల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు. దరఖాస్తులను 9542746728 వాట్సాప్ ద్వారా ఆగస్టు 3వ తేదీలోగా పంపించాలని సూచించారు.

ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

మున్సిపల్ చైర్మన్ పొగాకు సుభాషిని విశ్వేశ్వర్

8వ వార్డులో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

కొత్తకోట, జూలై 12(నమస్తే ఉదయం): ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..నిల్వ నీటిని ఎప్పటికప్పుడు..నిల్వ లేకుండా చేయాలని..లేనిపక్షంలో శుభ్రమైన నీటిని నుండి దోమలు తయారై ప్రమాదకరమైన డెంగ్యూ వ్యాధికి దారితీస్తుందని..దీంతోపాటు మలేరియా..టైఫాయిడ్ లాంటి భయంకరమైన జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని..

ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ పొగాకు సుభాషిని విశ్వేశ్వర్,మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ,8వ వార్డు కౌన్సిలర్ చీర్ల నాగన్నసాగర్ లు అన్నారు.వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు..ప్రతి శుక్రవారం వార్డులలో నిర్వహించే డ్రై డే కార్యక్రమాన్ని కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో ప్రారంభించి పరిసరాల పరిశుభ్రత పై..నిల్వ నీటిని తొలగించే విధానంపై ఆ వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చీర్ల నాగన్న సాగర్,ఖాజా మైనోద్దిన్, కో ఆప్షన్ సభ్యులు జేఎమ్ మిషే క్,తహసీన్ వహీద్ అలీ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటయ్య,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీధర్,వార్డు ఆఫీసర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,అంగన్వాడి టీచర్లు,ఆర్పిలు,ఆశా వర్కర్లు,వాటర్ వర్క్స్ వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్‌తో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి,

వెంకటేశ్వర్ రెడ్డిని పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించటం ఖాయం: ఎమ్మెల్యే జిఎంఆర్

ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, జూలై 12(నమస్తే ఉదయం): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమక్షంలో మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ నాయకులు మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కాంగ్రెస్ చేరిన వెంకటేశ్వర్ రెడ్డి కి పార్టీ కండువా కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందన్నారు. వాటిలో కొత్త, పాత అనే భేదాభిప్రాయాలు లేకుండా సమిష్టిగా ప్రజల కోసం పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు పని చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సి డి సి చైర్మన్ మూలముల చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాములు, భారతయ యాదవ్ , గ్రామ నాయకులు మండల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆరుగురు రాజ్యసభ సభ్యులను బీజేపీలో కలిపి

కవిత బెయిల్ తీసుకోవాలని చూస్తున్నారు..

సిరిసిల్లలో పవర్ లూమ్ క్లస్టర్ కావాలని లేఖ రాయడానికి మీకు సిగ్గనిపించలేదా కెటిఆర్...?

పదేళ్లు అధికారంలో ఉండి మీరెందుకు క్లస్టర్ ఏర్పాటు చేయలేదు....

టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

కూకట్‌పల్లి, జూలై 12 (నమస్తే ఉదయం): కేటిఆర్ సిరిసిల్లకు పవర్ లూమ్ క్లస్టర్ ను మంజూరు చేయాలనీ బండి సంజయ్ కి లేఖ రాయడాన్ని ప్రశ్నిస్తూ శుక్రవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపు నుంచి సూటిగా ప్రశ్నిస్తూ కేటీఆర్, హరీష్ రావు లు నిన్నటిదాకా ఢిల్లీ లో ఆరు రోజులు పడిగాపులు పడ్డారు. ఆ పడిగాపుల్లో అక్కడ

చెల్లి బెయిల్ కోసం, పార్టీ విలీనం కోసం బేరం కుదిరిందో లేదో తెలీదని, టిఆర్ఎస్ కాస్త బిఆర్ఎస్ అయిందని, బిఆర్ఎస్ కాస్త బీజేపీ కాబోతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కి వచ్చిన ఓట్ల శాతం చూస్తేనే తెలిసిపోతుందని, దాదాపు 20 శాతం ఓట్లను డైరెక్టుగా బీజేపీకి బిఆర్ఎస్ వేయించిందని, బిల్లా రంగలిద్దరూ ఢిల్లీకి వెళ్లి రాజ్యసభలో ఆరుగురు బిఆర్ఎస్ సభ్యులను బీజేపీలో కలిపి కవిత బెయిల్ తీసుకోవాలని కేంద్రమంత్రులతో మంతనాలు జరిపారని అన్నారు. ఢిల్లీ నుంచి హైదరాబాద్ రాగానే కేటిఆర్ సిరిసిల్లలో పవర్ లూమ్ క్లస్టర్ కావాలని లేఖ రాయడానికి మీకు సిగ్గనిపించలేదా, ఇన్నాళ్లకు నేతన్నలు గుర్తొచ్చారా పది సంవత్సరాలు మీరే అధికారంలో ఉన్నారు, అక్కడ ఎమ్మెల్యే గా మూడుసార్లు గెలిచారు, పది సంవత్సరాలు మీ నాన్న ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా మరి ఆకలి చావులు ఎందుకు ఆగలేదు సంక్షోభం నుంచి ఎందుకు గట్టెక్కించలేరని అన్నారు. ఇన్ని ఏళ్లుగా సిరిసిల్లకు ప్రాతినిధ్యం వహించిన మీరే ఎందుకు తీసుకురాలేకపోయారు. ఈ రోజు సిరిసిల్లలో చేనేత కార్మికుల మరణాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మీరు కారణం కాదా అని ప్రశ్నించారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు

- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్రావు - జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యూయేషన్ డే

మొయినాబాద్ జులై 12(నమస్తే ఉదయం): ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు ఉందని ప్రపంచంలో పోటీతత్వాన్ని ఎదుర్కొంటే అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోగలుగుతారని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈ.వి.వేణుగోపాల్రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అమ్డాపూర్ చౌరస్తాలో గల జేబీఐఈటీ ఇంజనీరింగ్ కళాశాలలో 13వ గ్రాడ్యూయేషన్ డేను జేబీ గ్రూప్ విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణారావు ఆధ్వర్యంలో ఘనంగా గురు వారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్రావు పాల్గొని ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు డిగ్రీ పట్టాలతో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్సు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యను అభ్యసించి ఉంటేనే విజయాలు వరిస్తారన్నారు. అనుకున్నది సాధించాలనుకుంటే క్రమశిక్షణ, విజ్ఞానంతో కూడిన విద్యను అభ్యసించాల్సి ఉంటుం దన్నారు. ప్రస్తుతం ఉన్నత విద్యను పోటీ పడుతు చదువుతున్నారని తెలియజేశారు.

ఉన్నత విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని దానిని సద్వినియోగపరుచుకోని ఉన్నత ఉద్యోగాలతో పాటు ప్రజా సేవా అంకితంతో పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం టాలెంట్ ఎక్రీజిషన్ లీడర్, యాప్ అసోసియేట్ మదన్మోహన్ బంగారి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ప్రాజెక్టులు ఆవిష్కరణల ప్రదర్శన ఈవెంట్లు ఎంతో అవసరమని సూచించారు. కవరేజి గ్రాడ్యూయేట్ల విజయాలను హైలెట్ చేయడమే కాకుండా భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా స్ఫూర్తినిస్తాయని అన్నారు. అనంతరం జేబీ విద్యా గ్రూప్స్ సంస్థ

కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ జేబీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో 13వ గ్రాడ్యూయేషన్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

2024 సంవత్సరంలో 430 మంది బీటెక్, ఎంటెక్, ఎంబీఏ విభాగాల్లో డిగ్రీల పట్టాలు పొందడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఈ విద్యా సంస్థలను మా నాన్న, అమ్మలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు ఉన్నత విద్యలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఇటూ విద్యా సంస్థలు, అటూ తల్లిదండ్రుల భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కృషి చేసినప్పుడే వారు ఉన్నత స్థాయికి వెళతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహిత ఎస్వి విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కొలకలూరి ఇనాక్, జేబీ ఐటీ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్. సంజయ్, ప్రిన్సి పల్ డాక్టర్ పి.సి. కృష్ణమాచారి, రాజశేఖర్రెడ్డి, ఫార్మసీ ప్రిన్సి పల్ శ్రీనివాసరావు, వివిధ కళాశాలల హెచ్ఓడీలు, అధ్యాప కులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పరిశోధనలు సమాజానికి ఉపయోగపడితేనే గుర్తింపు

మొయినాబాద్ జులై 12 (నమస్తే ఉదయం): పరిశోధనలు సమాజంలో ప్రజలకు ఉపయోగపడేలా ఉన్నప్పుడే వాటిని గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ కులపతి డాక్టర్ సి. హెచ్. పురుషోత్తంరెడ్డి అన్నారు. మండల పరిధిలోని హిమాయత్నగర్ గ్రామ సమీపంలో గల చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీలో పి.ఎల్.నర్సింహ్మమూర్తి వాణిజ్యం, వ్యాపార నిర్వహణ బ్యాంకింగ్ ఏ సెలక్ట్ స్టడీ అనే అంశంపై వాణిజ్యం, వ్యాపార నిర్వహణ విభాగపు అధిపతి ప్రొఫెసర్ రాజేం దర్ పర్యవేక్షణలో పి.ఎల్.నర్సింహ్మమూర్తి పరిశోధన నిర్వహిం చారు. ఈ సందర్భంగా గురువారం నర్సింహ్మమూర్తికి యూని వర్సిటీలో డాక్టరేట్ లభించడంతో యూనివర్సిటీ కులపతి డాక్టర్ సి. హెచ్.వి. పురుషోత్తం రెడ్డి అభినందించారు. నర్సింహ్మమూర్తికి

డాక్టరేట్ ప్రధానం చేసి మాట్లాడుతూ పరిశోధనలు నిర్వహించే వారు సమాజానికి ఉపయోగపడితేనే వాటికి గుర్తింపుతో పాటు మీకు మంచి పేరు లభిస్తుందన్నారు.

ఈ యూనివర్సిటీలో ఎంతో మంది పరిశోధనలు నిర్వహిస్తున్నారని మారుతున్న కాలానికి అన గుణంగా నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో పరి శోధనలు ఎంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, వైస్ ఛాన్సలర్ కిష్టఫర్, రిజిస్ట్రార్ రవీందర్, జగదీశ్వర్, ప్రతాప్, రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డి నగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా...

పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి...

కూకట్‌పల్లి, జూలై 12 (నమస్తే ఉదయం):
పాపి రెడ్డి నగర్ బస్తీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నెంబర్ 3 సీ బ్లాకులోని రోడ్డులో గత రెండు నెలల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసి పాత మాన్యువల్స్, రాళ్లు, వ్యర్థాలు అక్కడి నుండి కాంట్రాక్టర్ తీసివేయకపోవడంతో గల్లీలోకి గత రెండు నెలల నుండి చెత్త సేకరణ ఆటోలు లోపలికి వెళ్ళకపోవ డంతో తదితర బస్తీ వాసులు పలు ఇబ్బందులు పడుతున్నామని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డికి తెలిపారు. విషయం తెలియడంతో వెంటనే శ్రీధర్ రెడ్డి అక్కడికి వెళ్లి పరిశీలించి, సదరు డిపార్ట్‌మెంట్ జీఎం వెంకటేశ్వరరావు, సిబ్బందికి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

వెంటనే స్పందించి అక్కడి నుండి మాన్యువల్ మరియు రాళ్లు, వ్యర్థాలను దగ్గర ఉండి తీపిచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా కాలనీవాసులు శ్రీధర్ రెడ్డికి ఏ సమస్య ఎప్పుడు తలెత్తినా వెంటనే స్పందిస్తారని కాలనీ వాసులు శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి మేస్త్రి, అరుణ్ పంతులు, ప్రభాకర్ రెడ్డి, షమీమ్ పాషా, సునీల్, రాము గౌడ్, పంతులమ్మ, శ్రీనివాస్ చారీ, మహమూద్, సర్వర్, మల్లిక తదితర పలువురు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఎవరు నమ్మరు

- మాజీ కౌన్సిలర్ వెంకటేష్

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బిఆర్ఎస్ క్యాడర్‌ను వంచించారు

తన స్వార్థ ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారారు

రాజేంద్రనగర్, జూలై12 (నమస్తే ఉదయం):
రాజేంద్రనగర్ శాసనసభలు టీ ప్రకాష్ గౌడ్ ను ఎవరు నమ్మరని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఆయన తీవ్రంగా తప్పు పట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారినంత మాత్రాన బి ఆర్ ఎస్ కు ఎలాంటి నష్టం లేదని పటిష్టమైన నాయకత్వం పార్టీకి ఉందని మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో రాజేంద్రనగర్లో ప్రజలు టిఆర్ఎస్ వైపే ఉన్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను నియోజకవర్గ ప్రజలు తెలుగుదేశం, టిఆర్ఎస్ అభ్యర్థిగా అభివృద్ధి చేస్తాడని గెలిపిస్తే పార్టీలు మారాడు తప్ప నియోజకవర్గ ప్రజలకు చేసింది ఒరగబెట్టింది ఏమీ లేదని ఆరోపించారు. తెలుగుదేశం అభ్యర్థిగా గెలిచిన ప్రకాష్ గౌడ్ తాను నియోజకవర్గ అభివృద్ధి, శంషాబాద్ గండిపేట మండలాల ప్రజలకు మంచినీటి కోసం పార్టీ మారుతున్నానని మాయ మాటలు చెప్పి నేటికీ నీటి సరఫరా కాదు కదా కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విస్మరించారన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అసలు పరిపాలన ప్రజల కోసం ఆలోచన ఏమాత్రం అవగాహన లేదని స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతున్నాడని ఆరోపించారు. ప్రజలు ప్రకాష్ గౌడ్ ను ఎప్పటికీ విశ్వసించరని ఆయన తీవ్రంగా విమర్శించారు.

దోమకాట ద్వారా వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు..

జీహెచ్ఎంసీ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

కూకట్‌పల్లి, జూలై 12 (నమస్తే ఉదయం):
వర్షాకాలం నేపథ్యంలో ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని షంషిగూడ ప్రభుత్వ పాఠశాలలో దోమల నివారణలో భాగంగా జీహెచ్ఎంసి ఎంటమాలాజీ సిబ్బంది దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏంటమలాజీ సూపర్వైజర్ డి. నరసింహులు తెలిపిన విధంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

మన ఇంటి ఆవరణలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంచకుండా నీరును తనిఖీ చేసి పారబోయాలని అన్నారు. నీటిలో దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుందని, కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాల చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టాలని అన్నారు. దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని, అదేవిధంగా ఉదయం ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హైస్కూల్ హెచ్.ఎం నరసింహులు, ప్రైమరీ స్కూల్ ఎచ్.ఎం సుందరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంటమాలజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రాజేంద్రనగర్, జూలై12(నమస్తే ఉదయం):
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారానికి ఒక సారి ఇండ్లలో నీరు నిల్వ చేసే డ్రమ్ములు, ట్యాంకులను ఖాళీగా ఉంచాలని అత్తాపూర్, రాజేంద్రనగర్ కార్పొ

వారానికి ఒక రోజు డ్రై డే గురించి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

రేటర్లు ఎం.సంగీత గౌరీశంకర్, పి.అర్చన జయ ప్రకాష్‌లు అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అత్తాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్, శివారాంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో విద్యార్థులకు దోమల నివారణ గురించి అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి ఆవరణను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇండ్లలో నీరు నిల్వ చేసే పాత్రలను, డ్రమ్ములను, ఇతర పాత్రలను వారానికి ఒకసారి ఖాళీగా పెట్టాలన్నారు. అలా చేయడం ద్వారా దోమల నివారణకు కృషి చేయవచ్చన్నారు. దోమల వల్ల విష జ్వరాలు వస్తాయని, జాగ్రత్తలు తీసుకుంటే మంచిదన్నారు.

కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్, సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిప్యూటీ ఈ ఈ శ్రీనివాస్, సీనియర్ ఎంటమాలజిస్ట్ నామాల శ్రీనివాస్, అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ ఉదయ్, సానిటరీ సూపర్ వైజర్ కృష్ణ కిషోర్, డాక్టర్ వందన, విద్యా కమిటీ ఛైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, సునీత, బీటకురి సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లాలో అమోనియం గ్యాస్ లీకేజ్ కలకలం...

- నలుగురు అస్వస్థత

- సకాలంలో స్పందించడంతో తప్పిన ప్రమాదం

అలంపూర్ ,జూలై12(నమస్తే ఉదయం):
జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తా ఆర్ఆర్ కోల్డ్ స్టోరేజ్ నందు అమ్మోనియా గ్యాస్ లీక్ కలకలం రేపింది. కోల్డ్ స్టోరేజిలో ఏసి గ్యాస్ పైపు నుండి శుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. వెంటనే అప్రమత్తమైన ఆర్ఆర్ ఏసి గోదాం యజమాని, అందులో పని చేస్తున్న సిబ్బంది ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో సంఘటన స్థలంకు చేరుకొని లీకేజీ ఉన్నచోటను గమనించి వెను వెంటనే అమ్మోనియా సరఫరాను నిలిపివేశారు. అమోనియం గ్యాస్ లీకేజీ సుమారు 500 మీటర్ల దూరంలో ఉన్న నివాసం ఉన్న స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. అయితే గ్యాస్ లీకేజీతో గ్యాస్ గోదాం చుట్టూ పరిసరాల్లో జీవనం చేస్తున్న నలుగురిని అస్వస్థతకు గురి చేసింది. అరగంట పాటు ఏం జరుగుతుందో అర్థం కాని విధంగా అమోనియం గ్యాస్ దుర్వాసన అందరిని ఇబ్బంది పెట్టింది. అస్వస్థతకు గురైన వారిని సమీపంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అమ్మోనియా వాసనను పీల్చడం వల్ల మరి కొంత మంది స్వల్ప అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది.

అమ్మోనియా గ్యాస్ లీక్ గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అస్వస్థతకు గురైన నలుగురి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని స్థానికులు తెలిపారు.

అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నా..

చంద్రబాబు నాకు రాజకీయ గురువు : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

తిరుమల,జూలై12(నమస్తే ఉదయం):
సీఎం రేవంత్ రెడ్డి మరో పదేండ్లు అధికారంలో ఉంటారని బీఆర్ ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి యువకుడు, తెలివైన వారని ప్రశంసలు కురిపించారు. రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లో చేరుతున్నానని ఆయన చెప్పారు. ఎవరెవరు పార్టీ మారుతారనే దానిపై స్పష్టత లేదని, తాను మాత్రం ఒంటరిగానే చేరుతున్నానని పేర్కొనారు. రూలింగ్ పార్టీలో ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయ న్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ నాయకత్వంలో కొంత అభివృద్ధి చేసుకున్నా మన్నారు. ఎవరిపై బురద జల్లేది లేదన్నారు. భయభ్రాంతులకు గురి చేసి పార్టీలో చేర్చు కుంటున్నారన్న కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. బెదిరించడానికి తామేమి చిన్నపిల్లలం కాదన్నారు. మాపై ఎవరి ఒత్తిడి లేదని, ఇష్ట ప్రకారమే కాంగ్రెస్‌లోకి వెళుతున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి స్పష్టమైన మెజారిటీ ఉందన్నారు. చంద్రబాబు తన రాజకీయ గురువు అని ఆయన అన్నారు. తన రాజకీయ గురువు చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావడం ఆనందంగా ఉంది.

తెలుగు రాష్ట్రాల అభివృద్ధి గురించి చంద్రబాబు నిత్యం పరితపిస్తారని ప్రకాశ్‌గౌడ్ అన్నారు. గత ఏడాది జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో భారాస తరఫున ప్రకాశ్‌గౌడ్ విజయం సాధించారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రకాశ్‌గౌడ్‌కు రాజేంద్రనగర్ నియోజకవర్గంపై గట్టి పట్టు ఉంది. కాంగ్రెస్‌లో చేరి అభివృద్ధిని కొనసాగించాలని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఫోన్ ట్యాపింగ్ నిందితులకు ఎదురుదెబ్బ

బెయిల్ పిటిషన్లు కొట్టేసిన నాంపల్లి కోర్టు

హైదరాబాద్,జూలై12(నమస్తే ఉదయం):
ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. నాంపల్లి కోర్టులో నిందితులు దాఖలుచేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. ఏ2 ప్రణీత్‌రావు, ఏ3 తిరుపతన్న, ఏ4 భుజంగరావు, ఏ5 రాధాకిషన్ రావులకు కస్టడీ పూర్తయిందని, ఇప్పటివరకు ఛార్జిషీట్ నమోదు కానందున వారికి బెయిల్ ఇచ్చే అధికారం కోర్టుకు ఉందని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టుకు విన్నవించారు. వారి వాదనలపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు.. ఛార్జిషీట్ దాఖలు చేశామని, దాన్ని తిప్పి పంపినంత మాత్రాన అసలు దాఖలు చేయనట్టు కాదు అన్నారు. గురువారం ఇరువైపులా వాదనలు ముగియగా.. న్యాయమూర్తి ఇవాళ తీర్పు వెలువరించారు.

పథకాల కోసం నమోదు చేసుకోవటానికి బారులు తీరిన ప్రజలు

సర్వర్ బిజీ..!తో ఇబ్బందులు పడిన దరఖాస్తు ధరలు

200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు,సబ్సిడీ సిలిండర్ల నమోదుకు భారీగా వచ్చిన ప్రజలు

కొత్తకోట, జూలై 12(నమస్తే ఉదయం):
కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో 200 యూనిట్ల విద్యుత్ బిల్లు, సబ్సిడీ సిలిండర్ల కోసం దరఖాస్తు చేసుకోవటానికి ప్రజలు క్యూ కట్టారు. అయితే సర్వర్ బిజీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రజా పాలన దరఖాస్తులోని జీరో కరెంటు బిల్లు, సబ్సిడీ సిలిండర్లకు సంబంధించి కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ దగ్గరికి స్థానిక మున్సిపల్ ప్రజలు వచ్చి జీరో కరెంట్ బిల్లు, సబ్సిడీ సిలిండర్ల రాయితీల పరిశీలనకై వచ్చిన ప్రజలకు నిరాశే కలుగుతుంది.గత రెండు రోజులుగా కార్యాలయంలో కంప్యూటర్ల లో సర్వర్లు బిజీగా వస్తున్నందున మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న ప్రజలు నిరాశగా వెనుక తిరుగుతున్నారు.

దీనికి తోడు సబ్సిడీలకు సంబంధించిన చివరి తేదీ ఎంతవరకు ఉంటుంది అన్న విషయంపై ప్రభుత్వం నుండి స్పష్టత లేకపోవడంతో ప్రజలు గందరగోళానికి గురవు తున్నారు. మున్సిపల్ అధికారులు దీనిపై వెంటనే స్పందించి ప్రజలకున్న అనుమానాలను తొలగించి ప్రజలు గందరగోళానికి గురికాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733